# భారతీయ జనతా పార్టీ

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

## జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారి పత్రికా ప్రకటన

క్రొత్త ఢిల్లీ, మార్చి 14, 2013: భారత రక్షణ యంత్రాంగాన్ని బలపరుస్తూ, పాకిస్తాను నుండి నడపబడే ఉగ్రవాద పరిశ్రమను తుడిచి పెట్టాల్సిన సమయం ఆసన్నమైనది, అని భారతీయ జనతా పార్టీ (బీజేపి) జాతీయ ఉపాధ్యక్షులు శ్రీ ముఖ్తర్ అబ్బాస్ నక్వి గారు అన్నారు.

పాకిస్తాను స్నేహసంబంధాల ముసుగులో ఎంతోకాలంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నది, అని శ్రీ నక్వి గారు అన్నారు. పాకిస్తానుకు వారి ప్రవర్తనకనుగుణం గానే బుద్ధి చెప్పాల్సిన సమయం ఇదే. పాకిస్తాను మనోభావం శాంతి సంభాషణలకి తగదు. శాంతి ముసుగులో ఉగ్రవాద కార్యక్రమాలను చేపడుతుంది.

ఒక సైనికుని బలిదానాన్ని మరిచేలోపు మరోసైనికుని బలిదానం మన ముందుకు వస్తుంటే, అటువంటి పరిస్తితులను చూస్తూ ఊరకుండడం మన దేశంవల్ల కాదు. మన కేంద్ర ప్రభుత్వం సైనికుల వద్ద తుపాకీలు లాక్కొని వారికి లాఠీలు ఇచ్చి, అత్యాధునికమైన ఆయుధాలు కలిగిన ఉగ్రవాదులతో పోరాడండి అని చెప్పడం, చింతించ దగిన విషయం.

రాజ్య సభలో కాశ్మీరుపై మాట్లాడుతూ, శ్రీ నక్వి గారు ప్రతి ఉగ్రవాద దాడి తరువాత ప్రభుత్వం ఎప్పటిలాగే ఒక ప్రకటనను విడుదల చేసి, చేయి దులిపెసుకొంతుంది, మరో పైశాచిక ఉగ్రవాద చర్యకోసం ఎదురుచూస్తూ ఉంటుంది.

పెరుగుతున్న ఉగ్రవాద చర్యల నేపధ్యంలో దేశ ప్రజలు కోపగ్రస్తులయ్యి ఉన్నారు, ప్రభుత్వం సుతిమేత్తటి పైఖరిని విడనాడి, దేశ రక్షణ విషయంలో పోరాట పైఖరిని అవలంభించాలని కోరుతున్నారు. ప్రభుత్వం పాకిస్తానుకు అర్ధం అయ్యే భాషలో జవాబు ఇవ్వాలి.

ఇటీవల పాకిస్తాను యొక్క రాజ్యాంగ సంస్థలో సభ్యుడుగా ఉన్న తను ఆఫ్ఘనిస్తాను టీవీ చానల్ లో భారతదేశంపై జేహాదును ప్రకటించారు. అటువంటి భారత వ్యతిరేక ప్రకటనలకు కూడా భారత ప్రభుత్వం పాకిస్తాను ప్రభుత్వాన్ని ఎటువంటి మాటా అనలేదు.

***